బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..



అల్వాల్‌లో జరిగిన బతుకమ్మ వేడుకలలో..

అల్వాల్: అల్వాల్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మమతారెడ్డి, కార్పొరేటర్ సబిత కిషోర్‌లు పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు. జ్యోతిగౌడ్, అనిత పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

మల్లాపూర్: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని అంగన్ వాడి సూపర్‌వైజర్ బాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో మల్లాపూర్ అంగన్ వాడీ టీచర్లు బతుక్మమను ఆడారు.అంగన్‌వాడీ టీచర్లు, అయాలు,తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో అంగన్‌వాడీ టీచర్లు

భక్తిశ్రద్ధలతో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



మల్కాజిగిరి: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మల్కాజిగిరిలో ఘనంగా జరుగుతున్నాయి. అనంత సరస్వతీనగర్‌లోని జ్ఞానసరస్వతీ దేవాలయంలో మూలా నక్షత్రం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు.

మల్కాజిగిరిని మోడల్‌గా తీర్చిదిద్దుతా



అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని నియోజకవర్గాలలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వాజ్‌పేయినగర్‌లోని బద్దం పరుశురాంరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల తనకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదిగా మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థిగా బీ ఫామ్ అందజేశారన్నారు. మల్కాజిగిరి ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాని మర్రి రాజశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంబీజీ కార్పొరేటర్ చైర్మన్ నందికంటీ శ్రీధర్, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పాల్గొన్నారు.

నిఘా పెంచి రక్షణ కల్పించాలి

కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడలో నిఘా పెంచి రక్షణ కల్పించాలని చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఫేజ్-3 అధ్యక్షుడు మియాపురం రమేష్, ఉపాధ్యక్షుడు మండా సురేష్‌కుమార్ శుక్రవారం చర్లపల్లి ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డికి వినతిపత్రము అందజేశారు. దసరా పండుగ సందర్భంగా పారిశ్రామికవాడలో ట్రాన్స్‌జెండర్స్ పారిశ్రామికవేత్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, గ్రూపులుగా వచ్చి అసభ్యంగా ప్రవరిస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారని ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పారిశ్రామికవాడలో విచ్చలవిడిగా అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని చర్లపల్లి ఫేజ్-3 ప్రాంతంలో పోలీసు పెట్రోలింగ్ పెంచడంతో అక్రమ మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్.హెచ్. బాదర్ అలీ, సెక్రటరీ సునీల్ జింతుర్కర్, జాయింట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నాచారంలో ఓ హోటల్‌లో బోండాలు చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం భవానీనగర్, వీరారెడ్డినగర్ కాలనీలో నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ బండారి లక్ష్మారెడ్డి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఉప్పల్ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం



మల్లాపూర్ సమావేశంలో మాట్లాడుతున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్: రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ రాష్ట్ర పాలనకు విముక్తి కల్పించి సుర్క్ష పాలన అందించేందుకు హస్తం పార్టీతోనే సాధ్యమవుతుందని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హల్‌లో నెమలి అనిల్ కుమార్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పరమేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సీఎంను గద్దె దించే రోజులు దగ్గరపడాయన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ఉప్పల్ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్, నేతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. **నాచారంలో..** నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీఎస్ ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నాచారంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్నికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.

బస్టాప్‌ను కూల్చేసిన ప్రైవేటు వ్యక్తి..స్థానికుల నిరసన



కాప్రా: కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో గత 45 సంవత్సరాల నుండి ఉన్న గాంధీనగర్ బస్టాప్‌ను వెనుక ఉన్న ఇంటి యజమాని కూల్చివేయించారు. కాలనీవాసులు ఆ ఇంటి యజమానిని నిలదీయగా కాలనీవాసులతో వాగ్వివాదానికి దిగాడు. అనంతరం గాంధీనగర్ వాసులు కుషాయిగూడ పోలీసులకు, కుషాయిగూడ బస్ డిపో మేనేజర్‌కు, జీహెచ్ఎంసీ అధికారులకు తెలిపి బస్టాప్ కూల్చిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని, యధాస్థానంలో తిరిగి నిర్మించాలని కోరారు. కుషాయిగూడ బస్ డిపో నుండి ఫిర్యాదు రాగానే కేసు నమోదు చేస్తామని, నూతన బస్టాప్ ఏర్పాటు చేయిస్తామని పోలీసులు తెలపడంతో కాలనీవాసులు సద్దుమణిగారు. కార్యక్రమంలో గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.మహేష్, నాయకులు కురునెల్లి వెంకట్, సంతోష్, కాలనీవాసులు నర్సింహా, సత్తయ్య, దశరథ్, మల్లేష్, రాంచందర్, కృష్ణ, యూత్ అధ్యక్షులు సత్యనారాయణ, హరి, మనోజ్, రాకేష్, సుధాకర్, విజయ్, ప్రవీణ్, శ్రీకాంత్, ప్రభాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యం



ఉప్పల్ మిని శిల్పారామంలో శుక్రవారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరిచాయి. 50 మంది కళాకారులు చేసిన ప్రదర్శన అబ్బురపరచింది. -ఉప్పల్

ఇంద్రసేనారెడ్డికి పలువురి శుభాకాంక్షలు



అల్వాల్: త్రిపుర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డిని శుక్రవారం అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారానికి చెందిన బీజేపీ ఓబీసీ నేత దండుగుల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

ఉప్పల్‌లో రాగిడి లక్ష్మారెడ్డి ప్రచారం

ఉప్పల్: ఉప్పల్ న్యూభరత్‌నగర్, కుమ్మరి బస్తీ, భరత్‌నగర్, కాలనీలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నేతల రాగిడి లక్ష్మారెడ్డి, అరటి కాయల భాస్కర్, పోగుల దయాకర్‌రెడ్డిలు ప్రచారం చేశారు.

